VICTORY

విక్టరీ

# శ్రీ వినాయక వ్రత కల్పం



# శ్రీ వినాయక వ్రతకల్పము

(వ్రత విధానము సంపూర్తి వివరణలతో)

శ్రీరస్తు　　　　　　　　శుభమస్తు　　　　　　　　అవిఘ్నమస్తు

# శ్రీవరసిద్ధి వినాయక వ్రతకల్పము

ఏ వ్రత ప్రారంభానికైనా ముందు దేవుని వద్ద దీపారాధన చేసి, దీపారాధన సెమ్మె లేక ప్రమిదను తమలపాకుపై ఉంచి, ఆ సెమ్మెకు మూడు వైపుల కుంకుమ పెట్టి దేవుని ముందు ఉంచిన తరువాతనే పూజను ప్రారంభించాలి.

## దీపారాధన చేసే విధానము

దీపం కుందిలో ఒకటి మధ్య వత్తి, రెండు ప్రక్క వత్తులు వేసి నువ్వుల నూనె లేదా ఆవునెయ్యి పోయాలి. నూనె లేదా నెయ్యి నిండా నింపకూడదు. ఆవు నెయ్యి, నువ్వుల నూనెలలో ఏదో ఒకదానినే పోయాలి. దీపారాధనను అగ్గిపుల్లతో నేరుగా వెలిగించ కూడదు. ఏక హారతిలో ఒక నూనె వత్తిని వేసి వెలిగించి గానీ, అగరువత్తిని వెలిగించి కానీ, కర్పూరంబిళ్ళ వెలి గించి కానీ దీపారాధనను వెలిగించాలి. దీపపు కుందిని కుంకుమతో అలంక రించి దీపపు కుంది దగ్గర అక్షతలు, పూలు ఉంచి ఈ క్రింది శ్లోకాలు చదు వుతూ నమస్కరించాలి.

**శ్లో ॥ సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం మయా ।**
**గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహమ్ ॥**

**శ్లో॥ భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే ।**
**త్రాహిమాం నరకాద్ఘోరాద్దివ్య జ్యోతిర్నమో అస్తుతే ॥**

**సమ్మార్జనము :** ఈ క్రింది మంత్రమును చదువుతూ ఎడమచేతితో ఉద్ధరిణలో నీటిని తీసుకొని ఆ నీటిని కుడిచేతి బొటనవ్రేలితో తలపై మూడుసార్లు చల్లుకోవాలి.

**శ్లో॥ అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాంగతో అపివా,**
**యస్స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శ్శుచిః ।**
**పుండరీకాక్ష ! పుండరీకాక్ష ! పుండరీకాక్ష!**

ఆచమ్య = ముందుగా ఆచమనము చేసి.

(ఈ క్రింది మంత్రాలను చదువుతూ మూడుసార్లు ఉద్ధరిణతో నీటిని కుడిచేతిలో పోసుకుని పుచ్చుకోవాలి. నాల్గవసారి ఉద్ధరిణతో తీసుకొన్న నీటితో అరచేతిని తడుపుకోవాలి.)

| **పురుషులు** | **స్త్రీలు** |
|---|---|
| ఓం కేశవాయ స్వాహా | ఓం కేశవాయ నమః |
| ఓం నారాయణాయ స్వాహా | ఓం నారాయణాయనమః |
| ఓం మాధవాయ స్వాహా | ఓం మాధవాయ నమః |
| ఓం గోవిందాయ నమః | ఓం గోవిందాయ నమః |
| ఓం విష్ణవే నమః | ఓం విష్ణవే నమః |
| ఓం మధుసూదనాయ నమః | ఓం మధుసూదనాయ నమః |
| ఓం త్రివిక్రమాయ నమః | ఓం త్రివిక్రమాయ నమః |
| ఓం వామనాయ నమః | ఓం వామనాయ నమః |
| ఓం శ్రీధరాయ నమః | ఓం శ్రీధరాయ నమః |

ఓం హృషీకేశాయ నమః
ఓం పద్మనాభయ నమః
ఓం దామోదరాయ నమః
ఓం సంకర్షణాయ నమః
ఓం వాసుదేవాయ నమః
ఓం ప్రద్యుమ్నాయ నమః
ఓం అనిరుద్ధాయ నమః
ఓం పురుషోత్తమాయ నమః
ఓం అధోక్షజాయ నమః
ఓం నారసింహాయ నమః
ఓం అత్యుతాయ నమః
ఓం జనార్ధనాయ నమః
ఓం ఉపేంద్రాయ నమః
ఓం హరయే నమః
ఓం శ్రీకృష్ణాయ నమః

ఓం హృషీకేశాయ నమః
ఓం పద్మనాభయ నమః
ఓం దామోదరాయ నమః
ఓం సంకర్షణాయ నమః
ఓం వాసుదేవాయ నమః
ఓం ప్రద్యుమ్నాయ నమః
ఓం అనిరుద్ధాయ నమః
ఓం పురుషోత్తమాయ నమః
ఓం అధోక్షజాయ నమః
ఓం నారసింహాయ నమః
ఓం అత్యుతాయ నమః
ఓం జనార్ధనాయ నమః
ఓం ఉపేంద్రాయ నమః
ఓం హరయే నమః
ఓం శ్రీకృష్ణాయ నమః

## ప్రార్థన

(పుష్పము, అక్షతలు చేతులోనికి తీసుకొని కళ్ళుమూసి భగవంతుని ధ్యానము చేస్తూ ప్రార్థన చేయవలెను)

**శ్లో॥ శుక్లామ్బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,**
**ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాన్తయే.**

ప్రార్థన అయిన తరువాత అక్షతలు, పుష్పమును దేవుని పాదాల వద్ద ఉంచి నమస్కరించవలెను.

## సుముహూర్త ప్రకటన

**అయం ముహూర్తః సుముహూర్తో ఽస్త్వితి భవన్తోమహాన్తో ఽ**
**అయం ముహూర్తః సుముహూర్తోఽస్తు**

(ఈ ముహూర్తము మంచి ముహూర్తమగుగాకయని పూజ్యులగు పెద్దలు అనుగ్రహింతురు గాక. ఈ ముహూర్తము శుభముహూర్తము అగుగాక)

1. **తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలచంద్రబలంతదేవ,**
   **విద్యాబలం దైవబలంతదేవ లక్ష్మీపతే అంఘ్రియుగం స్మరామి**

తా. ఓ లక్ష్మీదేవి భర్తా ! నేను నీ పాదములను ధ్యానించుచున్నాను. నీ పాదములను ధ్యానించుటయే (నాకు) శుభ లగ్నము. అదే శుభదినము. అదియే తారాబలము. అదియే చంద్రబలము. అదియే విద్యాబలము. అదే దైవబలము)

2. **యత్ర యోగేశ్వరః కృష్ణః యత్ర పార్థో ధనుర్ధరః,**
   **తత్ర శ్రీర్విజయోభూతిర్ధ్రువా నీతిః మతిర్మమ.**

తా. ఎచ్చట యోగేశ్వరుడగు కృష్ణమూర్తియు, గాండీవధారియగు అర్జునుడును ఉన్నారో, అచ్చట సంపదయు జయమును, వైభవమును వదలక ఉండును.

3. **అనన్యాశ్చిన్తయన్తో మాం యేజనాః పర్యుపాసతే,**
   **తేషాం నిత్యాభియుక్తానాం యోగ క్షేమం వహామ్యహమ్.**

తా. ఎవరు ఇతర కార్యములను అన్నింటిని విడిచి నన్నే ధ్యానించుచు, నన్నే ఉపాసన చేయుచున్నారో, ఎల్లప్పుడు నాకు భక్తులై ఉండువారి యోగక్షేమములను నేను విచారించుదును అని కృష్ణమూర్తి అర్జునునకు చెప్పెను.

4. **స్మృతేసకలకల్యాణ భాజనం యత్రజాయతే,**
   **పురుష స్తమజంనిత్యం వ్రజామిశరణం హరిమ్**

తా. స్మరించిన మాత్రముననే సంపదలను ఇచ్చువాడును, సకల జీవుల లోపల ఉండువాడును, పుట్టుక లేనివాడును, శాశ్వతుడును అయిన విష్ణు మూర్తిని నేను శరణుచొచ్చుచున్నాను.

**5. సర్వదాసర్వ కార్యేషు నాస్తి తేషామమఙ్గలం,**
**యేషాం హృదిస్థో భగవాన్ మఙ్గళాయతనం హరిః.**

**6. లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః,**
**యేషామిన్దీ వరశ్యామో హృదయస్థో జనార్దనః.**

తా. మేలులకెల్ల ఉనికిపట్టును, నల్లకలువవలె నల్లనైన వాడును, దుష్టులను పీడించువాడును అయిన శ్రీకృష్ణమూర్తిని ఏ మానవులు తమ మనస్సులందు తలచుచుదురో, అట్టివారికి చెఱుపు కలుగదు. వారికి లాభము కలుగునుగాని, వారికి ఓటమి లేదు. వారు అన్ని కార్యములందును జయమునే పొందుదురు.

**7. ఆపదామపహర్తారం దాతారం సర్వ సమ్పదాం,**
**లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్.**

భా. ఇడుములను తీర్చి అన్ని సంపదలను ఇచ్చునట్టి జనప్రియుడయిన శ్రీరామ మూర్తికి మాటిమాటికి మ్రొక్కుచున్నాను.

## వినాయక ప్రార్థన

సుముఖశ్చైకదన్తశ్చ కపిలో గజకర్ణకః, లమ్బోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః. ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచన్ద్రో గజాననః, వక్రతుణ్డః శూర్పకర్ణో హేరమ్బస్స్కన్ద పూర్వజః. షోడశైతాని నామాని యః పఠేచ్ఛృణుయాదపి, విద్యారమ్భే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా. సఙ్గ్రామే సర్వకార్యేషు విఘ్న స్తస్య న జాయతే. అభీప్సితార్థసిద్ధ్యర్థం పూజితో యస్సురై రపి, సర్వవిఘ్నచ్ఛిదే తస్మై శ్రీగణాధిపతయే నమః. (గణపతిపై అక్షింతలువేసి నమస్కరించవలెను).

(సుముఖ, ఏకదంత, కపిల, గజకర్ణక, లంబోదర, వికట, విఘ్నరాజ, గణాధిప, ధూమకేతు, గణాధ్యక్ష, ఫాలచంద్ర, గజానన, వక్రతుండ, శూర్పకర్ణ, హేరమ్బ,

స్కన్ద పూర్వజ అను పదహారు నామములను చదువ ప్రారంభించునప్పుడును, పెండ్లి యందును, ఊరికి ప్రయాణమై పోవునప్పుడును, ఊరి నుండి మఱలి వచ్చు నప్పుడును, యుద్ధములకు బోవునప్పుడును, మఱియు అనేక కార్య సమయము లందును చదువువారికిని, వినువారికిని విఘ్నము కలుగదు. మఱియు వేల్పులు కూడ తాము కోరిన కార్యములు నెరవేఱుటకై ఏ విఘ్నేశుని పూజించిరో, అట్టి మహా త్ముదును సకల విఘ్నములను పోగొట్టువాడును అయిన మహాగణాధిపతికి నమస్కారము.)

## భూతోచ్చాటనము

**ఉత్తిష్ఠంతు భూత పిశాచాః యేతే భూమి భారకాః**
**యేతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥**

(అనే శ్లోకాన్ని పఠిస్తూ నాలుగు అక్షతలను కుడివైపుకు వేసుకోవాలి. ఆ తరువాత ఈ క్రింది మంత్రం పఠిస్తూ ప్రాణాయామం చేయాలి)

## ప్రాణాయామము

**ఓం దైవీ గాయత్రీ ఛన్దః ప్రాణాయామే వినియోగః.**
**ఓం భూః, ఓమ్ భువః, ఓంగ్ం సువః, ఓమ్ మహః, ఓమ్ జనః,**
**ఓమ్ తపః, ఓగ్ం సత్యం, ఓమ్ తత్ సవితుర్వరేణ్యం,**
**భర్గో దేవస్య ధీమహి, ధియో యో నః ప్రచోదయాత్,**
**ఓమాపో జ్యోతీరసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్.**

## సంకల్పము

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వరముద్దిశ్య పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే, అద్య బ్రహ్మణః ద్వితీయపరార్ధే, శ్వేతవరాహకల్పే, వైవస్వత మన్వన్తరే, కలియుగే, ప్రథమ పాదే, జమ్బూద్వీపే, భ(భా)రతవర్షే, భరతఖణ్డే, మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ........ (శ్రీశైలానికి వ్రతం చేసేవారి ఊరు ఏ దిక్కులో ఉందో ఆ దిక్కును ఇచ్చుట చెప్పవలెను)

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Sri+Vinayaka+Vrata+Kalpam](http://kinige.com/book/Sri+Vinayaka+Vrata+Kalpam)**

* * *